కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శనివారం 18 నవంబర్ 2023 8 పేజీలు



### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.. ప్రజల ప్రయోజనాలు..

# హక్కుల కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్



- అభివృద్ధి నిరోధకులకు కర్రు కాల్చి వాత పెట్టాలె
- ధరణిని తీసేసి మళ్లీ దళారుల రాజ్యం తేవాలని కాంగ్రెస్ చూస్తున్నది
- బీజేపీకి మత పిచ్చి తప్ప వేరే ఏమీ రాదు
- ఆగం చేసే మాటలతో మనను పరేషాన్ చేస్తారు
- బిజెపి కాంగ్రెస్ లకు ఓటేస్తే నిండా ముంచుతాయి
- కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలలో సీఎం కేసీఆర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి - హుజురాబాద్

2లో



# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసమే పుట్టినపార్టీ బీఆర్ఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి - హుజురాబాద్**

తెలంగాణ ఉద్యమంలో మొట్టమొదటి సింహగర్జన సభను కరీంనగర్ లో జరుపుకున్న చోటే తెలంగాణ రాష్ట్రం పురోగతిపై మాట్లాడుకోవడం గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసమే పుట్టినపార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తీసుకరాకపోతే.. ఉద్యమాన్ని విరమిస్తే..నన్ను రాళ్లతో కొట్టి చంపండి' అని ఆనాడు ఇదే గ్రౌండ్ నుంచి చెప్పిన..ఆనాడు జనమే జనమైన కరీంనగర్ పట్టణమంతా 'సింహగర్జన సభ' తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే మొట్టమొదటి ఘట్టం అని అన్నారు.రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా..లాంటి అనేక పథకాలను కరీంనగర్ వేదిక నుంచే ప్రకటించుకోవడం జరిగిందని అన్నారు.తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ప్రజలకు, ఉద్యమ నాయకునిగా వ్యక్తిగతంగా నాకు అనేక విజయాలను అందించిన కరీంనగర్ మట్టికి నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాననీ అన్నారు.కాంగ్రెస్ పార్టీయే దోఖాబాజీ పార్టీ. మంచిగున్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మనల్ని ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.ఏదైనా ఒక రాష్ట్రం, దేశం బాగుపడిందా లేదా అనేందుకు గీటురాళ్లుగా తలసరి ఆదాయం.. తలసరి విద్యుత్ వినియోగం ఉన్నాయి.తెలంగాణ ఏర్పడినాడు తలసరి ఆదాయంలో తెలంగాణ 18 లేదా 19 ర్యాంకులో ఉండె. ఇవ్వాల మన తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు. కరీంనగర్ లో మట్టి రోడ్డు లేకుండా మొత్తం సీసీ రోడ్లు వేసినమని మంత్రి గంగుల చెప్పినారు. ఎక్కడైనా కొంచం మిగిలినా పూర్తి చేస్తా అన్నడని అన్నారు. ఎన్నికలు వచ్చాయంటే హడావుడి, అభాండాలు, లొల్లులతో గందరగోళం చేస్తారు. గెలవడానికి అనేక దుర్మార్గాలు, నెరవేర్చక పోవడాలన్నీ జరుగుతుంటాయి అని అన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గంగుల కమలాకర్ నిలబడ్డడు. మిగిలిన పార్టీలు అభ్యర్థులను నిలబెడుతయ్. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల గత చరిత్రను, గతంలో ఆయా పార్టీలు ప్రజలకేం చేసినా యో.. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత బాగా అభివృద్ధి చేసిందో బేరీజు వేయాలి అని అన్నారు.రాష్ట్రం, దేశం యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంత దుస్థితిలో ఉన్నారో మన కండ్ల ముందే ఉంది.రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన రాకముందు పదేండ్లు కాంగ్రెస్ పాలననే ఉన్నది.కొత్త రాష్ట్రం ఏర్పడ్డప్పుడు తెలంగాణాలో కరెంటు, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. చాలామంది ప్రజలు బతుకపోయేది. రైతుల ఆకలిచావులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు.. అనేక సమస్యలు ఉండేవి.ఆర్థిక మేధావులను పిలిచి, మేధోమథనం చేసి, ఒక పంథాలో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళుతున్నాం అని అన్నారు. 'కంటి వెలుగు' అనే ప్రోగ్రాం వస్తుందని ఎవరన్నా చరిత్రలో అనుకున్నరా?.. ఎవరన్నా ఊహించి ంద్రా?..రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత పరీక్షలు చేసి, 80 లక్షల మందికి ఉచితంగా కండ్లద్దాలు పంపిణీ చేసినం అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటి తీరువా బకాయిలు పూర్తిగా మాఫీచేసి, రద్దు చేసినం. ఉచితంగా సాగునీటిని అందిస్తున్నాం.24 గంటల కరెంటును ఉచితంగా రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్నది.దేశంలో మొదటిసారిగా 'రైతు బంధు'ను మనం అందిస్తున్నాం అని అన్నారు.రైతు బీమాను కూడా పెట్టి రైతులు, వారి కుటుంబాలకు భద్రత కల్పించాం. రైతులు పండించిన పంటలను కొంత నష్టం వచ్చినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములకు వాళ్ల బొటనవ్రేలుకే అధికారం ఇచ్చినం.ధరణి ద్వారా రైతు బంధు, రైతు బీమా, పంటల కొనుగోళ్ల డబ్బులను దళారీల ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా అకౌంట్లలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వేస్తున్నది అని అన్నారు.ధరణి తీసేస్తాం..పైరవీ, భూకబ్జాలు పెడుతాం అనే దందాతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ వస్తోంది. రైతాంగం ఆలోచించాలని అన్నారు. గంగుల కమలాకర్ వెంబడి పడి మానేర్ రివర్ ఫ్రంట్ కట్టిస్తున్నడు. కరీంనగర్ చౌరస్తాలు, రోడ్లు, సందులు దుమ్మూధూళి లేకుండా ఎట్లయినయో చూడాలి.కరీంనగర్ పట్టణం కాదు ఇప్పుడు కరీంనగర్ నగరం అయింది.రూ.400 కోట్లతో మానేరు రివర్ ఫ్రంట్ పూర్తి అయితే కరీంనగర్ పట్టణం బ్రహ్మాండమైన పర్యాటక ప్రాంతంగా మారనున్నదని అన్నారు.వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు ఇదే కరీంనగర్ టౌన్ ను స్మార్ట్ సిటీలో పెట్టించిండు. ఈ ఐదేండ్లలో ఇప్పుడున్న బీజేపీ ఎంపీ ఏం చేసిండు. ..హిందూ మతమని చెప్పి కొట్లాటలు పెట్టడమా దేశానికి కావాల్సింది అని కరీంనగర్ లో ఈసారి అభివృద్ధి నిరోధకులకు కర్రు కాల్చి వాత పెట్టాలె అని మనవి చేస్తున్నాను.బీఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ, దసరా పండుగలు ఎలా జరుపుకుంటున్నామో.. రంజాన్ పండుగను కూడా అదే విధంగా జరుపుకుం టున్నాం. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా కర్ఫ్యూ లేదు.మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రవ ాలను అమలు చేస్తున్నాం. కారు గుర్తుకు ఓటేయాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బిఆర్ఎస్ ది ఎప్పుడు ప్రజాపక్షమే

**- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు భంగపాటు తప్పదు - ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల.**

**సూర్య వెల్గటూర్**



బిఆర్ఎస్ ది ఎప్పుడు ప్రజాపక్షమే అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జనం గుండెల్లో చోటు,వారి ఓటు తనకే అని పేర్కొన్నారు.'ప్రజా ఆశీర్వాద యాత్ర'లో భాగంగా మండలంలోని పాత గూడూర్,శానబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కుగ్రామాల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గ్రామ గ్రామాన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మహిళలు మంగళహారతులు పట్టి..బతుకమ్మ, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో కాలి నడకన వీధివిది తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకున్నారు.ఇట్టి ప్రజా ఆశీర్వాద యాత్రలో చిన్నా పెద్ద తేడా లేకుండా భారీగా గ్రామ ప్రజలు తరలివచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు.అనంతరం మాట్లాడారు. ఎవరు ఏ రంగంలో స్థిరపడాలనుకుంటే వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అలాంటి అవకాశం కల్పించారని మంత్రి కొప్పుల తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్ కు బాసటగా నిలిచారని.. రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. 40 వేల మంది దళితులు వారి జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని అన్నారు. రకరకాల వ్యాపారాలు ప్రారం భించి.. పది మందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. రాబోయో తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళిత ులం దిరికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇళ్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు కట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజలను తప్పు దోవ పట్టించా లనుకుంటే అది ఎవరి వల్ల కాదన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళ్లు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని.. ఇదే విషయం గ్రామాల్లో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. అంతేకాదు.. పెన్షన్లు, ఇచ్చి రోడ్డు వేసి గ్రామాలను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఘంటాపథంగా చెప్పారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజుఅన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచాతామని ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టారని తెలిపారు. అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల పిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీముభారక్ అమలు చేశామన్నారు. కంటి వెలుగు ద్వారా వెలుతురు నిచ్చారని చెప్పారు. ఇవే కాకుండా రైతు బంధు, సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేసుకున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని. సంపూర్ణమైన ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ఎవరూ ఎన్ని మాటలు చెప్పినా నాతోకలిసి వస్తారని ఆశిస్తున్నానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు మాటలు, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలను అయో మాయనికి గురి చేస్తున్నారని. ఇలాంటి వారి మాటలు విని మోస పోవద్దని సూచించారు. కేసీఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏమి మేలు చేశారని ప్రశ్నించారు. పేద, బడుగు, బలహీన వర్గాల, ప్రజలు.. ముఖ్యంగా రైతులు గ్రహించాలని సూచి ంచా రు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కున్నమల్ల లక్ష్మి,వ్య వసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పత్తిపాక వెంకటేష్, ఎంపిటిసి గాజుల మల్లేషం,ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, సర్పంచ్ లు బిటుకు పద్మ శ్రీహరి, కొప్పుల విద్యా సాగర్, బోడకుంటి రమేష్,మారం జెలెందర్ రెడ్డి,గంగుల నగేష్, గంధం లక్ష్మినారాయణ, ఆర్బిఎస్ కో ఆర్డినేటర్ చుక్క శంకర్ రావు,పోనుగోటి రామ్మోహన్ రావు,పోనుగోటి హన్మంతరావు, వెంకటేశ్వర రావు,జితేందర్ రావు,గండ్ర విష్ణు వర్ధన్ రావు,గండ్ర రాంచెందర్ రావు, గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు సింహ చలం జగన్,చల్లురి రాంచెందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, పెద్దూరి భరత్, మూగల సత్యం,జక్కుల రామయ్య ,బోయిని,సతీష్, సంఘ రమేష్,బోయిని మధు, ధావుల లక్ష్మణ్, గుండ జగదీశ్వర్,రంగు తిరుపతి గౌడ్,బందెల రాజయ్య, గాధం భాస్కర్,కొప్పుల రవీందర్,పల్లెర్ల సతీష్,మెరుగు అశోక్ గౌడ్,చొప్పదండి సురేందర్ తో పాటు భారీగా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి గులాబీ కి మద్దతు ఇవ్వండి

**- ఆలోచించి ఓటేస్తే ప్రజలు గెలుస్తారు - ఆగం చేసే మాటలతో మనను పరేషాన్ చేస్తారు**

**- బిజెపి కాంగ్రెస్ లకు ఓటేస్తే నిండా ఉంచుతాయి - ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య మంత్రి కే సి ఆర్**

**సూర్య హుజురాబాద్**

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన దేశం ఇంకా పరిణితి చెందలేదని , ఓట్లు వస్తే ఆగం చేసే మాటలు మాట్లాడి మనం పరేషాన్ చేస్తారని మనకు లాభం చేసే వారెవరో ఆలోచించి ఓటేస్తే ప్రజలు గెలుస్తారని లేకపోతే ఓటు వృధా అవుతుందని టిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ భారత దేశములో 75 ఏళ్ల స్వాతంత్ర్యం పూర్తి అయ్యాక కూడా ప్రజాస్వామ్య ప్రక్రియ లో పరిణతి రాలేదని అన్నారు, దీంతో ఎన్నికలు వచ్చాయి. అంటే వివిధ పార్టీల నాయకులు అబద్ధాలు,ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారాలు విష ప్రచారాలు చేస్తారని అన్నారు.ఏ దేశమూ లో ప్రజాస్వామ్య ప్రక్రియ లో పరిణతి వచ్చిందో ఆ దేశాలు అభివృద్ధి చెందాయని అన్నారు నాయకులు చెప్పిన ప్రతి విషయాన్ని చర్చించాలని అందులో రాయి ఏదో రత్నమేదో మనం గుర్తించాలని అన్నారు మన నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల గుణగణాలు పార్టీల చరిత్రలు వారి ఆలోచనలు విధానాలు సమూలంగా ఆలోచించాలని పరిశీలించాలని అన్నారు. హుజురాబాద్ లో బిఅర్ఎస్ నుండి కౌశిక్ రెడ్డి పోటీ లో ఉన్నారు,కాంగ్రెస్ నుండి ఒకతను ,బీజేపీ నుండి ఒకతను పోటీలో ఉన్నారు. వీరి గుణగణాలు గురించి ఆలోచన చేయాలని అన్నారు. నిలబడ్డా వ్యక్తి ఏ పార్టీ ఆ పార్టీ ఆలోచన ఏంటి రాష్ట్ర అభివృద్ధికి వారి విధానాలు ఏంటి అనే విషయాలను ప్రజలు సమగ్రంగా ఆలోచించాలని చెప్పారు. ఎన్నికల సమయంలో ఏదో ఒక గాలి ఊపు వచ్చింది కదా అని గుడ్డిగా ఎవరికో ఒక ఓటు వేస్తే అది నష్టం చేస్తుందని అన్నారు.తెలంగాణ ప్రజల దాస్యశృంగాలాలను తొలగించి రాష్ట్ర ఏర్పాటు కోసం 14 సంవత్సరాలు పోరాటం చేసి అనంతరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 ఏళ్ల పసి గుడ్డు నానా కష్టాలు పడి వివిధ రంగాల్లో అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే పార్టీ బి ఆర్ ఎస్ అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఏర్పడ్డ పార్టీ నుండి నిల్చున్న పాడి కౌశిక్ రెడ్డికి మీరు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఎన్నికలు రాగానే ఎక్కడ లేని ప్రేమ తెలంగాణ ప్రజలపై చూపుతున్నారని వారి డొల్ల మాటలను నమ్మితే మనం ఆగమగు పోతామని అన్నారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం ఇంకొకరిని చేయమంటే ఎలా అవుతుందని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో మీరంతా నాతో ఉద్యమం చేసినవారే ఉద్యమం జరుగుతున్న రోజుల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కడ ఉన్నాడు బిజెపి నాయకులు ఎక్కడ ఉన్నారు అని ప్రశ్నించారు. 2004లో తెలంగాణ ఇస్తామని చెప్పి పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తర్వాత మాట మార్చలేదని ఇది ప్రజలు మర్చిపోతారా అని అన్నారు, అలాంటి సమయములో మీ అందరి సహకారముతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే కాంగ్రెస్ భయపడి తెలంగాణను ఇచ్చారు అంతేతప్ప మనపై ప్రేమ కాదు ఇది కాంగ్రెస్ చరిత్ర ప్రజలు గుర్తించుకోవాలని అన్నారు.100 ఉత్తరాలు వ్రాసిన ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలేదు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు రాష్ట్ర ప్రభుత్వమే జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసింది అని అన్నారు ఒక్క కాలేజీ ఇవ్వని బిజెపికి మనం ఒక్క ఓటు కూడా ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు.మోడీ రైతుల కరెంట్ మోటార్ లకు మీటర్లు పెట్టు మనీ నాతో అన్నప్పటికీ నేను వినలేదని అన్నారు. 25 వేల కోట్ల రూపాయలు కోత విధించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని అన్నారు.ఇక్కడ నలుగురు బిజెపి ఎంపీలు ఉన్నారు వారు ఏం చేస్తున్నారు. ప్రజల కోసం నిధులు ఏం తెచ్చారు అని ప్రశ్నించారు. రైతుల మీద ప్రేమ ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల తర్వాత రైతుబంధును ఏడాదికి 16,000 వరకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు గత ఉపేన్నికల్లో ఒకాయన గెలిచి ఏకాన పని కూడా చేయలేదని అన్నారు. మీరు వేరే పార్టీ కి వోట్ వేస్తే మురిగిపోతుంది.దళిత బంధు ,కాల్వలు, అభివృద్ధి చేసిన కే సి అర్ కు వోట్ వేయండి,ఇక్కడ ఈటెల రాజేందర్ కంటే ముందు బి అర్ ఎస్ జెండా మోసిన వ్యక్తి సాయినాథ్ రెడ్డి అని అన్నారు. కౌశిక్ రెడ్డి నా కొడుకు లాంటివాడు మీరు అతన్ని గెలిపిస్తే హుజురాబాద్ సమగ్ర అభివృద్ధికి నేను కట్టుబడి ఉంటానని అన్నారు. ఒకసారి బాధ పెట్టారు అయినా కూడా నిధులు ఆపలేదు ఈసారి కౌశిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి. హుజురాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి అండగా ఉంటానని సీఎం కేసీఆర్ అన్నారు. పాలిచ్చే బర్రెకు ఓటు వేయాలి కానీ దున్నపోతుకు కాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, యాదవ్ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు, ఇనుగాల పెద్దిరెడ్డి ,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ,పరిపాటి రవీందర్ రెడ్డి ,పింగిలి రమేష్, రాజేశ్వరరావు, కొండాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చిదంబరం సారీ తో అమరుల ప్రాణాలు తిరిగి వస్తాయా.....!?

## - ప్రజలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్ - కాంగ్రెస్ వల్లనే అమరుల బలిదానాలు

## - తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్

**సూర్య, హుజురాబాద్**

నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వల్లనే తెలంగాణ ఉద్యమకారులు తమ ప్రాణాలను తీసుకున్నారని, నేడు, నాటి కేంద్ర మంత్రి చిదంబరం సారీ చెప్తే అమరులైన తెలంగాణ ఉద్యమకారుల ప్రాణాలు తిరిగి వస్తాయా అని తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు సీమాంధ్ర కు లాభం చేకూర్చే ఉద్దేశంతో చిదంబరం నవంబర్ 9 ప్రకటన ఇచ్చి వాపస్ తీసుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం పట్ల చేసిన నమ్మకం ద్రోహం వల్లనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే ఎందరో విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అన్నారు. ఏ ఒక్కరోజు తెలంగాణ కోసం బలిదానాలు చేసిన వారికి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సానుభూతి గాని సంతాపం గాని తెలపకుండా తొమ్మిదిన్నర సంవత్సరాల అనంతరం తెలంగాణ ఎన్నికలలో



లబ్ధి పొందేందుకు తెలంగాణకు వచ్చిన చిదంబరం సారీ చెప్పి తప్పించుకోవాలని చూడడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆయన ఇప్పుడు సారీ చెప్పడం ద్వారా అమరుల ప్రాణాలు తిరిగి వస్తాయా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- స్వార్థంతో పార్టీ మారిన బిజెపి నేత ఈటల రాజేందర్.....**

గత ఉప ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారని, అందులో నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో ఉచిత వైద్యం అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం యువకులు అందరికీ ఉద్యోగాలు కల్పిస్తానని, కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీస్తానని ఇచ్చిన ఏ ఒక్క హామీని ఆయన నిలబెట్టుకోలేదని విమర్శించారు. మంత్రిగా ఉన్న రోజుల్లోనే హుజురాబాద్ నియోజకవర్గం ప్రగతిని మరిచిన ఈటలకు ఈసారి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధకుడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ లో పోటీ చేస్తున్న ఆయనకు హుజురాబాద్, గజ్వేల్ లో ఓడిపోవడం జరుగుతుందని అన్నారు. అమిత్ షా తో బీసీ సీఎం ప్రకటన చేయించుకొని తానే సీఎంగా ప్రచారంలో చేసుకుంటున్నా ఈటల మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని, ఎందుకంటే కేంద్రంలో ఉన్న బిసి ప్రధానమంత్రి మోడీ ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను పెట్టకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామాజిక సహాయకర్త వర్దినేని రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్, ఆవాల హరిబాబు, ధనవర్ష రాజు, బత్తుల సమ్మయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జీ తులసి లక్ష్మి మూర్తి, బండ సాయి పాల్గొన్నారు.

## పివి జిల్లా సాధన సమితి నాయకుల ముందస్తు అరెస్టులు

**సూర్య, హుజురాబాద్**



సీఎం కేసీఆర్ జమ్మికుంట బహిరంగ సభను దృష్టిలో పెట్టుకొని పివి జిల్లా సాధన సమితి నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదుపులో తీసుకున్న వారిలో పివి జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, భీమోజు సదానంద చారి లు ఉన్నారు. సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



నాగుల చవితి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారు లోని కొత్తపల్లి గ్రామంలో గల నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలోని నాగేంద్ర స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నాగేంద్ర స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ఆలయ ధర్మకర్తలు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. శుక్రవారం ఉదయం నుండే భక్తులు నాగేంద్ర స్వామి దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగన్నకు పుట్టలో పాలు పోశారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని స్వామిని వేడుకున్నారు.

## సీఎం సభకు తరలిన గులాబీ శ్రేణులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి విజయం కోసం ఈనెల 17న జమ్మికుంటలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద యాత్రకు హుజురాబాద్ నుండి గులాబీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డుల నుండి పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు తమ తమ వార్డుల నుండి వాహనాల్లో తరలి వెళ్లారు. జమ్మికుంట భారీ బహిరంగ సభకు హుజురాబాద్ పట్టణం నుండి సుమారు పదివేల మంది కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. పట్టణంతో పాటు మండలంలోని 19 గ్రామాల నుండి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ సంస్థాగత నాయకులు కార్యకర్తలను, ప్రజలను అభిమానులను, భారీ సంఖ్యలో తరలించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జిందాబాద్..... అంటూ నినాదాలు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి విజయం కోసం తాము కష్టపడి పని చేస్తామని ఈ సందర్భంగా వివరించారు. హుజురాబాద్ నుండి జమ్మికుంట వరకు ఎక్కడ చూసినా ప్రజా ఆశీర్వాద యాత్రకు తరలి వెళ్లే వాహనాలే కనిపించాయి.




## భర్త గెలుపు కోసం కొంగు పట్టి వేడుకున్న పాడి శాలిని రెడ్డి

**సూర్య, జమ్మికుంట**

రాబోయే ఎన్నికల్లో తన భర్త కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఆయన భార్య పాడి శాలిని రెడ్డి కొంగు పట్టి ప్రజలను వేడుకుంది కేసీఆర్ సభలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తాము ప్రజల్లోనే ఉంటూ వారి కష్టసుఖాలను పాలుపంచుకుంటున్నామన్నారు తన భర్తను ఎమ్మెల్యే గెలిపిస్తే మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవ చేసుకుంటామని హుజురాబాద్ నియోజకవర్గం ఆడబిడ్డగా కోరుకుంటున్నానని టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు కౌశిక్ రెడ్డి కూతురు శ్రీనిక తన తండ్రిని గెలిపించాలని కోరారు తన తండ్రి గెలిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ తాతతో చెప్పి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేపిస్తామని వేయి కోట్లతో అభివృద్ధి చేసే వరకు తన తండ్రిని వెంటపడతానని అన్నారు తల్లి కూతురు ప్రసంగాలకు ప్రజల్లో మంచి స్పందన కనిపించింది

## రాష్ట్రస్థాయి పోటీల్లో పారమిత విద్యార్థికి రెండవస్థానం .

**సూర్య,కరీంనగర్ రూరల్**



ఈ నెల 15,16 వ తేదీలలో రాష్ట విదాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సి.సి.ఆర్.టి (సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్స్ అండ్ ట్రేనింగ్)లో జరిగిన రాష్టస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 10 వ తరగతి కి చెందిన అప్పనగారి హరిశేషు గాత్ర సంగీత పోటీలలో బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి పొందాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ దేవసేన ముఖ్య అతిథిగా విచ్చేసి హరిశేషుకి మెమొంటో, సర్టిఫికేట్ 1000 రూపాయల నగదు బహుమతిని అందజేశారు. రాష్ట్రస్థాయి లో రెండవ బహుమతి పొందిన హరిశేషు గైడ్ టీచర్స్ వడిగేపల్లి రంగాచార్యులు, జితుమణి శర్మ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్త రాము గైడ్ టీచర్స్ వడిగేపల్లి రంగాచార్యులు, జితుమణి శర్మ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరం ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం

### - పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మధుమోహన్ తెలిపారు.

శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ వెనుక వైపు నుంచి కోర్టు చౌరస్తా, మసీద్ చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా అమర్ చంద్ కళ్యాణ మండపం వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ లతో ఓటు హక్కు వినియోగం పై ర్యాలీ నిర్వహించారు.

ప్రజాస్వామ్యం మనుగడ కోసం ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని, ప్రజలను చైతన్య పరిచేందుకు దివ్యాంగులు, వయోవృద్ధులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో మన పాలకులను మనమే మన ఓటు హక్కుతో ఎన్నుకోవడం జరుగుతుందని, నవంబర్ 30న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదాన్ని పాటించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని జడ్పి హై స్కూల్ బాయిస్, గర్ల్స్ పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ శుక్రవారం పరిశీలిం చారు. ఓటర్లు, పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం మెట్లు, ర్యాంప్,కరెంటు, త్రాగు నీరు, ఫ్యాన్లు, మరుగు దొడ్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్, ఏ ఈ రాజేశం,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్కు చెందినటువంటి విద్యార్థులు విద్యార్థి విజ్ఞాన్ మంతన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి తెలిపారు,శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆన్లైన్లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బొల్ల సాయి హర్షిత్, 6వ తరగతి కె. సాయి ఆశ్రిత్, 7వ తరగతి అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా నిర్ణేతల యొక్క ప్రశంసలు పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు. స్థాయిలోను విజయపరంపరను కొనసాగించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైజ్ఞానిక శాస్త్రం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాయికల్లో ఎమ్మెల్సీ కవిత పర్యటన.

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రచారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్,పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటల కు మైతాపూర్ నుండి ఎమ్మెల్సీ కవిత ప్రచారం మొదలు కాగా,రాయికల్ మండల మొత్తం సాయంత్రం వరకు గ్రామాలలో పర్యటించి,సాయంత్రం సమయాన రాయికల్ పట్టణంలో కవిత రోడ్ షో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు.



# రాష్ట్రంలో విద్య,వైద్యం,కరంటు ఉచితంగా అందిస్తున్నది

## - బి ఆర్ ఎస్ ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రాష్ట్రంలో విద్య వైద్యం కరెంటు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణం లో వివిధ కుల సంఘాల పెద్దలు,కార్యవర్గ సభ్యులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి, మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, కరంటు ఉచితంగా అందిస్తున్నం అని,కాంగ్రెస్ పాలనలో సర్కారు బడులు ఎట్లుండె,ప్రభుత్వ దవాఖానలు ఎట్లున్నయి,కరంటు సరఫరా ఎట్లుండెనో ప్రజలు ఆలోచించాలి అని ఆయన అన్నారు. సర్కారు బడులను బాగు చేసినం,ఇంగ్లీష్ మీడియం విద్యనందిస్తున్నం,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నం అని, రాయికల్,జగిత్యాల సర్కారు దవాఖానల రూపురేఖలు మార్చినం అని ఆయన అన్నారు. జగిత్యాల పాత బస్టాండ్‌లో ఉన్న ఆసుపత్రిలో అదనంగా వంద పడకలకు పెంచినం,జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల తెచ్చి దానికి అనుబంధంగా 650 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తెచ్చి,జగిత్యాల జిల్లా వాసులకే కాకుండా పొరుగు జిల్లాల వారికి సైతం వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినం అన్నారు.తొంబరావుపేట పక్క నుండి కాలువ పోతున్నా చెరువుల్లో నీల్లు ఉండేటివి కావని, సీఎంతో మాట్లాడి కాలువను బాగు చేయించ దంతో తొంబరావుపేట చెరువు నిండి అక్కడి నుండి పోరుమల్ల, మైతాపూర్, ఇటిక్యాల, కొత్తపేట, బోర్నపెల్లి వరకు చెరువులు నిండు తున్నాయి అన్నారు. జీవాలు తాగేందుకు సైతం నీల్లు లేకుండా ఉండె,నేడు నట్టనడి ఎండాకాలం సైతం నీటితో చెరువులు చెరువులు కలకల లాడుతున్నయన్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలంలో 23వేల గొర్లను పంపిణీ చేశాము అని ఆయన అన్నారు. ఆడబిడ్డల పెండ్లిల్లకు కాంగ్రెస్ వాల్లు గతంలో పది రూపాయలు కూడా ఇవ్వలేదు, ఇప్పుడు తులం బంగారం ఇస్తమంటే ఎట్ల నమ్ముతరు అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇయ్యలేదు,ఆనాడు రైతులు ఎందుకు గుర్తురాలేదు, రెండు సార్లు మంత్రిగా చేసినప్పుడు ఇయ్యాలని అనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. కరోనా కాలంలో కూడా సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ ఆపలేదు.హామీలు నెరవేర్చిన,పని చేస్తున్న సర్కారును ఆదరించి,ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు.అనంతరం ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ సభ్యులను కలిసి తమకు మద్దతు తెలిపి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ,మండల నాయకులు, పలువుర్ను వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మైనారిటీలను కోరిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

**సూర్య -కోరుట్ల**



రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట సంజయ్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల పట్టణంలోని మసీదుల వద్ద మైనారిటీ సోదరులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శుక్రవారం కోరారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సంజయ్ ని గెలిపించినట్లయితే కోరుట్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ జిందమ్ లక్ష్మీనారాయణ ,అన్వర్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**13,16వ వార్డులో,. ....**

కోరుట్ల పట్టణంలోని 13 ,16 వార్డులలో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సంజయ్ ని గెలిపించాలని డాక్టర్ సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి తో పాటు మహిళా కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బలిజ పద్మ రాజారెడ్డి ,గంద్ర శిల్ప, ఆడెపు కమల యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజీదులలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కి మద్దతుగా పట్టణంలోని పలు మజీదులలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే సతీమణి సరోజనమ్మ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులను కలిసి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఆమెతో పాటు బిఆర్ఎస్ నాయకులు ముస్లిం పెద్దలను కలిసి అభ్యర్థించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవెని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ వుజగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ మన్నే ఖాన్,మార్గం గంగాధర్, మోరపు గంగాధర్, గంపెల్లి సంజీవ్, మైనారిటీ నాయకులు నవాబ్, ఖుతుబోద్దిన్ పాషా,జావిద్, ఫారుక్,అజర్, అలీమ్, అన్వర్, వాజిద్ లతో పాటు బి ఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మెట్ పల్లి మండలం పాత దాంరాజ్ పల్లి గ్రామ యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి శుక్రవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. యువకులకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధికి యువకులు ఎంతో పాటుపడాలని యువకులను కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కల్వకుంట్ల సంజయ్ ని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి మన నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత దామరాజ్ పల్లి సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్ మరియు యువకులు పాల్గొన్నారు.

## పదునైన ఆయుధంతో ఓ కుటుంబంపై యువకుడి దాడి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పద్మ నగర్ లో గురువారం అర్ధరాత్రి శ్రీరాం అనే యువకుడు ముద్యం మత్తులో పదునైన ఆయుధం తో ఓ కుటుంబంపై దాడి చేశాడు. గతంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన కొక్కు గంగాధర్ కుటుంబంపై శ్రీరాం అనే యువకుడి దాడికి పాల్పడ్డాడు. కొక్కుగంగాధర్ పక్క ఇంట్లోనే శ్రీరాం నివాసం ఉంటున్నాడు. తల్లితో గొడవ పడుతున్నప్పుడు చూసారని ఆక్రోశంతో మద్యం మత్తులో కొక్కు గంగాధర్ పై, ఆయన కుటుంబీకులపై దాడి చేసినట్టు సమాచారం. నిందితుడు పరారీ లో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## షష్టి పూర్తి కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రంలోని స్థానిక పీ ఎన్ అర్ ఫన్షన్ హాల్ లో జరిగిన బీ జే పీ పార్టీ వేములవాడ నియోజకర్గ కన్వీనర్,మేడిపల్లి మాజీ సర్పంచ్ క్యాథం దశరథ రెడ్డి షష్టి పూర్తి కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరైనారు.ఈ కార్యక్రమంలో తనతోపాటు గోవిందారం గ్రామ సర్పంచ్ కరాండ్ల మధుకర్,పోరుమల్ల సర్పంచ్ తౌటీ తిరుపతి రెడ్డి,వెంకట్రావు పేట్ సర్పంచ్ జగన్ రెడ్డి,మేడిపల్లి సర్పంచ్ క్యాతమ్ వరలక్ష్మి,కొండాపూర్ ఎంపీటీసీ మ్యాకల రాజు, బీ జే పీ పార్టీ మేడిపల్లి ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ పల్లి జమున,నాయకులు ఎస్ ఎన్ రెడ్డి,తిరుమల రావు, జాలపతి రెడ్డి,కిషన్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.





## మోహన్ రావు పేట్ లో బిఆర్ఎస్ గడపగడపకు ప్రచారం

**సూర్య కోరుట్ల రూరల్**



బిఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు మద్దతుగా కోరుట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, కోరుట్ల జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ లు ఇంటింటా ప్రచారం నిర్వ హిస్తూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ కార్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. డాక్టర్ సంజయ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వీరి వెంట డాక్టర్ సమంత, ఎంపీపీ తోట నారాయణ వైస్ ఎంపీపీ చీటి సరూప, %ూాజూ% చైర్మన్ గడ్డ ఆది రెడ్డి ,%ూాజూ% చైర్మన్ ,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

## - దేశంలో ఎక్కడ లేని పథకాలు తెలంగాణ లో

**- రైతు భాంధవుడు కేసీఆర్**

**- అభివృద్ధి చూసి ఆశీర్వదించండి: బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్**

**సూర్య మల్లాపూర్**



ప్రజల సంక్షేమానికి నిరంతరం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్, గుండంపల్లి, సాతరం, రేగుంట, గొర్రెపల్లి, వి,విరావు పేట్ గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. రాష్ట్ర రైతులకు 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, సకాలంలో ఎరువులు, విత్తనాలు ఇల కావాల్సిన ప్రతీది రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రైతు భాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయా సంక్షేమ పథకాలు వివరించారు. కటిక చీకటిలో గడిచిన గత ప్రభుత్వాల పాలనను చూసారు. ప్రస్తుతం 24గంటల కరెంటు, ఆడ బిడ్డలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూస్తున్నారు. గతాన్ని ప్రస్తుతాన్ని గమనించి కోరుట్ల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు దనరేకుల మల్లు సంతోష్, బొడ్డు సుమలత రాజేష్, కుందేళ్ళ నర్సయ్య, బిట్ల సరోజన నరేష్, ఉప సర్పంచ్ లు మెడకొక్కుల శ్రీనివాస్, మంద మల్లారెడ్డి, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా జాగృతి యూత్ అధ్యక్షులు మల్లేష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సరిత, రేగుంట గ్రామశాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజాజీ సాయిరామ్ చారి, నాయకులు రంగు రామగౌడ్, కలుసాని రాజన్న, భూమారెడ్డి, బడే బాలు, కత్తి నరేష్, భూమన్న, దేవరాజం, రషీద్, బషీర్, రమేష్, రాజు, రాకేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుని దర్శించుకున్న పోలీస్ అబ్జర్వర్ అడిషనల్ డీజీపి సతీష్ గణేష్

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణయక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని పోలీసు అబ్జర్వర్ అడిషనల్ డీజీపి సతీష్ గణేష్ శుక్రవారం. దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వార్లని దర్శించుకున్న ఆయనను అర్చకులు ఆశీర్వదించిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు. . ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు , అర్చకులు నంభి నరసింహ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అర్చకులు సిబ్బంది, ధర్మపురి ఎస్సై దత్తాత్రి పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధి చెందాలంటే
# పుట్ట మధుని గెలిపించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ.

**సూర్య మంథని రూరల్**

మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ నీ గెలిపిస్తే మంథని మరింత శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు గమనించాలని కాంగ్రెస్ పార్టీ వారు ఆరు అబద్దాల పథకాలతో ఓట్ల కోసం వస్తున్నారని కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక తరహాలోనే గోసపడ్తామని మున్సిపల్ చైర్ ఫర్సన్ పుట్ట శైలజ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి శ్రీరాంనగర్ వార్డు సభ్యులు కుర్ర లింగయ్య ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి , పుట్ట మదూకర్ చేసిన



అభివృద్ధి, సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒక నాలుగేండ్లు ఎమ్మెల్యేగా పుట్ట మదూకర్ కు అవకాశం కల్పిస్తే మీ కుటుంబసభ్యుడిలా అండగా నిలిచారని, మీ బిడ్డల భవిష్యత్ కోసం ఆరాటపడే నాయకుడు పుట్ట మధూకర్ అని అన్నారు. బీసీ బిడ్డగా ఈ ప్రాంతానికి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి ఇంత అభివృద్ధి, సేవలు చేస్తుంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేక కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని, వాళ్ల అబద్దాల మాటలకు మోసపోవద్దన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే ఓట్ల కోసం వచ్చే నాయకులు కాంగ్రెసోళ్లని, అలాంటి వాళ్లు ఐదేండ్లకోసారి మాత్రమే కన్పిస్తారని విమర్శించారు. తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చడంలో ముందుంటు న్నామని అన్నారు. మంథని పట్టణ ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని అభివృద్ధి చేసే నాయకుడికి అండగా నిలువాలని, కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ కౌన్సిలర్లు వికే రవి కుర్ర లింగయ్య నక్క నాగేంద్ర శంకర్ టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెస్ రెడ్డి శ్రీపతి బానయ్య సందీప్ రావు ప్రచార కార్యదర్శి పుప్పాల భాగ్యలక్ష్మీ బుద్యార్థి రాణీ పుట్ట పద్మ బత్తుల విజయలక్ష్మి సత్యనారాయణ గౌడ్ పుప్పాల తిరుపతి మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**సూర్య మంథని రూరల్**



మంథని మండల పరిధిలోనీ గుమ్ము నూరు లక్ష్మీపురం దంతాలపల్ల గాజులపల్లె గ్రామపంచాయతీ లలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా గడపగడపకు వెళ్లి టిఆర్ఎస్ మేనిఫెస్టో తో పాటు పుట్ట మధు సొంత మానిఫెస్టో పత్రాలలోని సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల పల్లె సర్పంచ్ సుధాకర్, శంకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనగంటి దేవేందర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బర్ల సుధాకర్, చెరుకు తోట సురేష్ సీనియర్ నాయకులు పేరం చిరంజీవి దొమ్మటి రమేష్ బడికెల కిష్టయ్య నాగరాజు పెట్టం బొంద్యాలు గంధం కనకరాజు నల్లి సతీష్ పత్తి ఓదెలు ఎరుకల చింటూ ఎలుకల గణేష్ రాజ వర్ధన్ మధునయ్య జోగుల వినోద్ సతీష్ లు పాల్గొన్నారు

### కేటీఆర్ ను కలిసిన మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**సూర్య మంథని**



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంచిర్యాల జిల్లాలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కలిశారు. మంచిర్యాలో మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పుట్ట మధూకర్ పలు విషయాలపై చర్చించారు. మంథని నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోందని కేటీఆర్ పుట్ట మధును అడిగి తెలుసుకున్నారు. ఎవరు అధైర్యపడ్డదని అంతిమ విజయం మనదేనని కేటీఆర్ పుట్ట మధుకు భరోసా ఇచ్చారు.

### భారీగా బిఆర్ఎస్ లో చేరికలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మినగర్ ఫ్లాట్స్ లో శుక్రవారం పలువురు క్రైస్తవులు మంథని మున్సిపాలిటీ చైర్మన్ పుట్ట శైలజ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పాస్టర్ సిమాన్ బాబు ఆధ్వర్యంలో ఏం.ఎల్.ఏ గా పుట్ట మధుకర్ ను గెలిపించాలని ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్, సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, ఎంపిటిసి దర్మల రాజ సంపత్, టీ.బి.జి.కే.ఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు శంకెసి రవీందర్, బాద్రపు ప్రశాంత్ రావు, ఉప సర్పంచ్ లు దుబ్బాక సత్య రెడ్డి, దామేర శ్రీనివాస్, వార్డు సభ్యులు కెక్కర్ల ఉష రాణి, వేగోళపు మల్లయ్య, సందవెన కుమార్, దాసరి మల్లేష్, కల్వల కుమార్, ఎం.డి ముజీబ్ పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ లో చేరిన నవ దుర్గా యూత్ యువకులు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన యువకులు సర్పంచ్ కుంట రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి సర్పంచ్ రాజు పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోందనీ అన్నారు.ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ బీ అర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డ పై గులాబీ జెండా ఏగురడం కాయం అని వారు తెలియజేశారు.

### నియంత పాలన అంతం చేయడానికి చేతి గుర్తుకు ఓటు వేయండి

**- చింతకుంట విజయరమణ రావు.**

**సూర్య జూలపల్లి**

నియంత పాలన అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజలను కోరారు.మండలంలోని బాలరాజుపల్లి, కీచులటపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి, ముఖ్యంగా ప్రతి మహిళ ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500/-కే వంట గ్యాస్ సిలిండర్, పింఛను 4000 లకు పెంచుతామని తెలిపారు. రైతు భరోసా కింద 15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి 12000, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు 5 లక్షల విద్యా కార్డులు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. ప్రజలను స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, దోపిడీ చేసిందని ఆరోపించారు.అలాగే ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహం,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, గండు సంజీవ్,లోక జల్పతి రెడ్డి ,సిరికొండ కొమురయ్య, కొమ్మ పోచాలు,తిరుపతి,మల్లయ్య, సంపత్, హరీష్, తిరుపతి, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.






### ఘనంగా నాగుల చవితి

**- భక్తి శ్రద్ధలతో కొలిచిన మహిళలు.**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితి పర్వదినాన ఘనంగా జరుపుకున్నారు. పారుపల్లిలో వెలసిన ఆది మల్లికార్జున స్వామి దేవస్థాన సన్నిధిలో వెలుగొందిన నాగులమ్మకు మండల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే మహిళా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలతో పుట్టకు పాలు, గుడ్లు, పూలు వేసి మొక్కులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు.

### కాంగ్రెస్ లో బిఆర్ఎస్ సర్పంచ్ చేరిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని బొంపల్లి సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరామనరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయరామనరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

### బీసీ నేత పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

**- బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్**

**- బీసీ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి గుడ్ల సమ్మయ్య**

**సూర్య ముత్తారం**



బీసీలంతా ఐక్యంగా ఉండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ను మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకోని, అసెంబ్లీకి పంపిస్తే బీసీల కోసం గళం విప్పి బీసీల ఐక్యత కోసం పోరాటం చేస్తారన్నారు. బీసీలదే రాజ్యం కావాలంటే బీసీ బిడ్డ అసెంబ్లీలో ఉండాలని, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్ల సమ్మయ్య, బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ముత్తారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు అణిచివేతకు గురవుతున్నారని, బీసీలు ఎదగడానికి ఆర్ కిష్టయ్య ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. బీసీలు చట్టసభల్లో లేనందునే మన బీసీల గలం అసెంబ్లీ వరకు పోవడం లేదన్నారు. బీసీ నాయకత్వం బలపడాలి అంటే మంథని నుంచి బీసీ నాయకున్ని అసెంబ్లీకి పంపే విధంగా ఐక్యమై పుట్ట మధును గెలిపించుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇజ్జిగిరి సాకేత్, ఎరుకల కిరణ్ పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి పావని

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు సతీమణి పావని గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఈనెల 30 న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతీ గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న హామీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ వివరించి, ఒక్క సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి పెద్దపల్లి గడ్డపై తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని సర్పంచ్ దారబోయిన నరసింహం ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటేయాలని నియంత పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించడంలో దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో లోక జలపతి రెడ్డి, బండి స్వామి, పార్టీ ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకంటే నాకు ధర్మమే ముఖ్యం

- ధర్మం కోసం రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధం
- నాకు మతపిచ్చట కేసీఆర్ కు మందు పిచ్చి
- బరాబర్ హిందూ ధర్మం గురించి మాట్లాడుతూనే ఉంటా



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నాకు రాజకీయాలకంటే ధర్మమే ముఖ్యం. హిందూ ధర్మం కోసం అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకునేందుకు కూడా వెనుకాడను అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మరోసారి స్పష్టం చేశారు. కరీంనగర్ లోని వివిధ డివిజన్లకు చెందిన 500 మంది యువకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం, ప్రజల కోసం నా జీవితాన్నే ధారపోసిన. ధర్మం కోసం కొట్లాడిన నేను ఏనాడూ చావుకు భయపడలే%ొచావే నన్ను చూసి భయపడింది. అయినా ఏనాడూ బాధపడలేదు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నాలాంటోడు, రాజాసింగ్ లాంటి వాళ్లను గెలిపించకపోతే ఇకపై ఎవరూ హిందూ ధర్మం గురించి మట్లాడే వారుండరు. ప్రజలంతా ముఖ్యంగా యువకులంతా గుర్తుంచు కోవాలి"అని అన్నారు. కరీంనగర్ కు కేసీఆర్ వచ్చి ఏమన్నడునాకు మత పిచ్చి ఉందట మరి నీకేం పిచ్చి? మందు పిచ్చినువ్వు మతపిచ్చి అన్నా మతతత్వవాది అన్నానేను వెనుకడగు వేయను. బరాబర్ హిందూ ధర్మం గురించి మాట్లాడుతూనే ఉంటానని అన్నారు. నాకు రాజకీయాలకంటే ధర్మమే ముఖ్యం. హిందూ ధర్మం కోసం అవసరమైతే రాజకీయాలను కూడా వదులుకుంటానని అన్నారు.

## బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



వీర్నపల్లి,తంగళ్ళపల్లి మండలాల నుండి పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరికి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీర్నపల్లి మండలం లోని బిజెపి మండల ఉపాధ్యక్షుడు తో పాటు 30 మంది యువకులు,తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు తోట ఆగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని,రానున్న రోజుల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేటి రామారావు ప్రత్యేక చొరవ తీసుకోనున్నారని అన్నారు.కేటీఆర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పి.లింగారెడ్డి, మండలాధ్యక్షుడు రాజన్న,పడగల రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతి,వీర్నపల్లి జడ్పిటిసి సురేష్,కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ మెజారిటీని ఎవరు అడ్డుకోరు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ రెడ్డి పార్టీలో దొంగలే చేరుతారని,ఫేక్ సర్టిఫికెట్లతో మైనార్టీ సమాజాన్ని మోసం చేసిన దొంగ ముస్తఫాను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుందని,దీనికి మాకేం బాధ లేదని ఏ సంబంధం లేని కేటీఆర్ ను ఎందుకు విమర్శిస్తున్నారని సిరిసిల్ల మజీద్ కమిటీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం రోజున తెలంగాణ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సలీం,మాజీ అధ్యక్షుడు ఎండి సత్తార్,ఎస్ కే యూసుఫ్, ఎస్.కె మహమూద్ లు మాట్లాడుతూ.. మైనార్టీ సమాజాన్ని మోసం చేసిన ముస్తఫాకు కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ముస్తఫా అధ్యక్షునిగా ఉన్న సమయంలో రంజాన్ ఇఫ్తార్ మాసానికి కేటీఆర్ వచ్చారని వాళ్ళ కుటుంబాల్ని కూడా పరామర్శించారని ఈ విషయాలు తెలుసుకోలేని ముస్తఫా కేటీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. మూలపడ్డ షాది ఖానాకు కోటి రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేయించి తన సొంత డబ్బులు 10 లక్షలతో టెంట్ సామాను కొనిచ్చారని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి ఐదేళ్లలో ముస్లింలకు ఏం చేశాడు ... ఎవరి ఇంటికి వచ్చాడో.. ఎవరిని పరామర్శించాడొ ...చెప్పాలని డిమాండ్ చేశారు. మైనార్టీలను గత ప్రభుత్వాలు విస్మరించారని,బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికార%శీ%లోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఉన్నారు.ఇవన్నీ తెలియని ముస్తఫా తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు.దొంగ సర్టిఫికెట్లు పెట్టి అధికారంలోకి రావాలని ముస్తఫా చూసాడని దానిని మేమంతా అడ్డుకున్నామని వారు తెలిపారు

## కవిత సభను విజయవంతం చేయండి

### -సభాస్థలిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణీ సెకండరీ పాఠశాలలో ఈ నెల 19వ తేదీన టీబీజీకేఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎం.ఎల్.సి కల్వకుంట్ల కవిత బహిరంగ సభను విజయవంతం చేయాలని మంథని మున్సిపాలిటీ చైర్మన్ పుట్ట శైలజ కోరారు. శుక్రవారం వాణీ పాఠశాల ఆవరణలో సమస్యలు, నిర్వహణ పనులను ఆమె పరిశీలించారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్, బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు శంకేసీ రవీందర్, టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పల్లె ప్రతిమ పివిరావు, అల్లం పద్మ తిరుపతి, ధర్మల రాజు సంపత్, టీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్ రావు, అల్లంకి రామారావ్, పింగిలి సంపత్ రెడ్డి, కాపరబోయిన భాస్కర్, బాద్రపు ప్రశాంత్ రావు, దేవ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, వేముల రవి శంకర్, దాసరి మల్లేష్, వేగోళపు మల్లన్న, బుడిగే క్రాంతి, బుద్దుల తిరుపతి, సైండ్ల తిరుపతి ఎం.డి రహముద్దీన్, పొన్నం సదానందం, మేకల చంద్రమౌళి, చందు, రెండ్ల సత్యనారాయణ, కొప్పుల స్వామి, అసం తిరుపతి, ఒర్రె సురేష్, రోడ్డు శ్రీనివాస్, చిందం రమేష్, గండి శ్రీనివాస్, సందవెన కుమార్, రెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ తమ్ముళ్ళలో జోష్ నింపిన కేసీఆర్ సభ

## సభకు భారీగా జనం హాజరు

**సూర్య, హుజురాబాద్**

జమ్మికుంట పట్టణంలో శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ హాజరైన ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో జన సందోహం వచ్చి సక్సెస్ కావడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నిండిందని చెప్పవచ్చు. ఈనెల 30న జరిగే శాసనసభ సాధారణ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజలను తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తు న్నారు. ఇటీవల రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు జమ్మికుంటలో నిర్వహించిన రోడ్ షో భారీ ఎత్తున సక్సెస్ కావడంతో టిఆర్ఎస్ నాయకుల్లో గెలుపు పై మరింత ధీమా పెరిగింది. అదే ధీమాతో కౌశిక్ రెడ్డి నాయకత్వంలో హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల ఇంచార్జ్ మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఇతర నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు సీఎం సభను సక్సెస్ చేయడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో వారి అంచనాలకు మించి



జమ్మికుంట సభకు జనం తరలి రావడంతో గులాబీ తమ్ముళ్లలో ఉత్సాహం పెరిగింది. సభ ప్రారంభానికి ముందు ఎండ ఉండడంతో నీడ కోసం చాలామంది చెట్ల పక్కన, గోడల పక్కన కుర్చీలు వేసుకొని కూర్చున్నారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్ లో వస్తుండడంతో బహిరంగ సభాస్థలి మొత్తం నిండిపోయి ఇంకా సభాస్థలికి చేరుకొని వాళ్ళు రోడ్లపైనే ఉన్నారు. వాహనాలు సభ జరిగే సమయానికి కూడా సుమారు ఇందిరా నగర్ వరకు రోడ్డుపైనే ఉన్నాయని చెప్పవచ్చు. మూడు గంటల కరెంటు కావాలా 24 గంటల కరెంటు కావాలని ప్రజలను ప్రశ్నించడంతో 24 గంటల కరెంటే కావాలని వారి నుంచి సమాధానం వచ్చింది. కొందరు గెలిస్తే ఏం చేయరు అని ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్య బండి లేదు అని సామెత కెసిఆర్ వాడడంతో నవ్వుకున్నారు. పాలిచ్చే బర్రెకు ఓటెయ్యాలి కానీ దున్నపోతుకు వేస్తే ఎలా అని కేసిఆర్ నర్మగర్భంగా అనడంతో ప్రజలు నవ్వుకున్నారు. సభ జరుగుతున్న సమయంలో కళాకారులు పాడిన పాటలకు చాలామంది నృత్యాలు చేశారు. మహిళలు సైతం ఈలలు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి కూతురు శ్రీనిక రెడ్డిలు మాట్లాడిన మాటలు సభకు వచ్చిన ప్రజలు శ్రద్ధగా విన్నారు. కౌశిక్ రెడ్డి కూతురు శ్రీనిక రెడ్డి ప్లీజ్ మా నాన్నను గెలిపించండి అని అంటుండగా మహిళలు ఈసారి చిన్న పిల్ల మాటకు విలువిద్దామనడం వినిపించింది. సభ ఎలా అవుతుందో అనుకున్న టిఆర్ఎస్ నాయకులకు వారి అంచనాలకు మించిన జనం వచ్చి ప్రజల నుంచి స్పందన బాగుండడంతో గులాబీ నాయకుల్లో కార్యకర్తల్లో, సంతోషం పెరిగింది. మొత్తానికి జమ్మికుంట సభ సక్సెస్ వారిలో ఆనందాన్ని నింపింది అని చెప్పవచ్చు.

# ఉద్యమకారులకు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలె

## - రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ ప్రాంతానికి ప్రతి సందర్భంలోనూ ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, తెలంగాణ ఉద్యమకారులకు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో బొందపెట్టాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్గాం మండలం లింగపూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నారదాసు లక్ష్మణ్ రావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ 1952లో ముల్కీ ఉద్యమం చెలరేగినప్పుడు, సిటీ కాలేజీలో పిల్లలను కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. 1969 తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచినప్పుడు మన విద్యార్థులను పిట్టల్లా కాల్చి చంపించింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని, 2001 నుండి 2014 వరకు మలిదశ తెలంగాణ ఉద్యమంలో వందల మంది బలిదానాలకు కాంగ్రెస్ పార్టీ ఊగిసలాటే కారణమని వివరించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ.. పేదల పాలిట దేవుడిగా నిలిచారని అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మొక్కులు మొక్కుతూ లేనిపోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను



మాయమాటలతో మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వారు వస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని నమ్మితే మనం ఆగమైపోతామని హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు సంక్షేమం, అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీకి అండగా ప్రజలు ఉండాలని కోరారు. లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైనప్పటికీ తిరిగి గ్రామ గ్రామపంచాయతీ గా ప్రజల కోరిక మేరకు చేసుకోవడం జరిగిందని, లింగపూర్ ఎస్సీ కాలనీ వాసులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ డబ్బులు మాంజూరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకంతో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన రామగుండం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం కోసం జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను గోదావరిఖని పట్టణంలో ఏర్పాటు జరిగేలా ప్రభుత్వ పెద్దలను ఒప్పించడం జరిగిందని వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని.. ఇందుకోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించు కోవాలని చందర్ కోరారు. లింగాపూర్ గ్రామానికి తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చందర్ కోరారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాజ్జీ, 9 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి మధుసుధాన్ రావు బీఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఇంకా ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అముల నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ ఆర్శనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ ఇరికిల్ల పద్మ శంకరయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తిరుపతి నాయక్, నాయకులు నిమ్మరాజుల సాగర్, ఆర్శనపల్లి రాజు, నిమ్మరాజుల రవి, కందుల సత్తయ్య, ఆముల సరన్, సాయిభూషన్, చంద్రమ్మోహన్, కన్నం మ్మోహన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు అండగా నిలిచింది కేసీఆర్ మాత్రమే

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీడీ కంపెనీల వద్ద బీడీ కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ బీడీ పరిశ్రమను దెబ్బతీసే విధంగా బీడీ కట్టలపై 85% పుర్రె ఎముకలు డేంజర్ గుర్తులు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఆంక్షలు వల్ల బీడీ పరిశ్రమ తీవ్రంగా దెబ్బ తిన్నదని అన్నారు.. ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై జిఎస్టి విధించడం. బహిరంగ ప్రదేశాల్లో బీడీ తాగవద్దని పాన్ టేలలలో కిరణం షాపుల్లో బహిరంగంగా బీడీలు అమ్మవద్దని అనేక



ఆంక్షలు వల్ల బీడీ పరిశ్రమ రోజురోజుకు తగ్గు ముఖం పట్టడంతో దీనిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది బీడీ కార్మికులు రోడ్డుపాలు కావడం జరిగిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ కార్మికుల స్థితిగతులు తెలుసుకొని 2016 రూపాయల జీవన భృతి ఇచ్చిన ఘనత కేసిఆర్ గారిదేనని అన్నారు. బీడీ కార్మికులందరూ కేసీఆర్ గారికి అండగా నిలచి ముచ్చటగా మూడోసారి కెసిఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడాలని పిలుపునిచ్చారు. మళ్లీ అధికారంలోకి రాగానే పీఎఫ్ కలిగిన ప్రతి కార్మికురాలికి జీవన భృతి 3016 అందిస్తామని కెసిఆర్ గారు కోరుట్ల బహిరంగ సభలో ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి మల్లేశం. నాంపల్లి సంజీవ్. చౌటపల్లి కుమార్. కనకయ్య. శేఖర్. పద్మ. సునీత. రమ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి మల్లేశం. నాంపల్లి సంజీవ్. చౌటపల్లి కుమార్. కనకయ్య. శేఖర్. పద్మ. సునీత. రమ తదితరులు పాల్గొన్నారు.






## అన్నమనేని ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**సూర్య వెల్గటూర్**

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం వెల్గటూర్ మండలం కిషన్రావుపేట గ్రామంలో అన్నమనేని సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 50 మంది మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు కొమురయ్య,రాజారంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేషం,వెల్గటూర్ ప్యాక్స్ మాజీ ఛైర్మన్ పోనుగోటి రామ్మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి

**ఎస్ఐ. డి. సుధాకర్.**

**సూర్య. ఇల్లంతకుంట**



సమీపిస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఎస్ఐ డి.సుధాకర్ కోరారు.శుక్రవారం మండలంలోని వల్లంపట్ల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ఎస్సై డి సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో మొత్తం 29 పోలింగ్ ప్రదేశాల్లో 58 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఎన్నికల సమయంలో పార్టీల నాయకులు, ప్రజలు, యువకులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రచారాలు నిర్వహించుకోవచ్చని, ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఉల్లంగించినట్లైతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకడబోమన్నారు.ఎన్నికలలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశాలకు వెళ్ళాలంటే పాస్పోర్ట్ లకు ఇబ్బంది ఉంటుందని, జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ మధు, శ్రీకాంత్, జీవన్, లక్ష్మీనారాయణ, హెూంగార్డు క్రాంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన వెళ్లిన నాయకులు

**సూర్య బోయిన్ పల్లి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో బోయిన్పల్లి మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 5000 మంది ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనేందుకు వెళ్లారు.

## ఇంటింటా బిఆర్ఎస్ ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రెండో వార్డ్ శాంతినగర్లో కౌన్సిలర్ రాపల్లి దిగంబర్,రాష్ట్ర నాయకులు చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారా%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మూడో వార్డులో బూత్ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో కేటీఆర్ కు లక్ష మెజార్టీ దిశగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పడగల మానస రాజు హాజరై మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కేటీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారని, కేటీఆర్ కు ఓటు వేయాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్నామని, ఏ ఇంటికి వెళ్ళినా గాని ప్రజలే ముందుగా మేము కేటీఆర్ కు ఓటేస్తామని తెలుపుతున్నారు.మాకు ఆసరా పెన్షన్, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, ఇలాగానే అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అందుకే మరొకసారి కెసిఆర్ ముఖ్యమంత్రి చేస్తామని తెలుపుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి అంతయ్య, బూత్ సభ్యులు ఎగురుమామిడి విజేందర్ రెడ్డి, నలువాల పూర్ణచందర్ , తాడికొండ చందు ,మహిళ నాయకురాలు ఎండి షహదా బేగం, బిగుల్లా నస్రిన్, జంగాపల్లి బిక్షపతి ,పసుల దుర్గయ్య, పసుల సిద్దు, మామిడాల ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లెల్ల శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుని వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక లక్షా 12 వేల రూపాయల నగదును తరలిస్తుండగా ఎన్నికల అధికారులు పోలీసులు పట్టుకున్నారు.





## కేటీఆర్ ను బారి మెజార్టీతో గెలిపించాలి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో 190 వ బూత్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భూత్ ఇంచార్జ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, మండల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల అనిల్ గౌడ్, బిఆర్ఎస్ వై టౌన్ ఉపాధ్యక్షుడు అంకారపు మహేందర్, సీనియర్ నాయకులు వెంగళ రమేష్, పరక పల్లి తిరుపతి, దేరంగుల రాజు, యూత్ నాయకుడు తెంబరవేణి శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**సూర్య తంగళ్లపల్లి**

మండలంలోని బద్దెనపల్లి, రామన్న పల్లె, బస్వాపూర్, బాల మల్లుపల్లె, నరసింహులపలల్లే,చిన్న లింగాపూర్, సారంపల్లి, గ్రామాలలో ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో భయభ్రాంతులకు ప్రలోభాలకు గురకకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ పోలీసు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చిన నిర్వహించారు ఈ కవాతులు ఎస్సై వెంకటేశ్వర్లు, బిఎస్ఎఫ్ జవాన్లు, పోలీసులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష,

**రూ 7000 /- జరిమాన**

**సూర్య జగిత్యాల**

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ 7000 జరిమాన విధిస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టు అడిషనల్ సెషన్ జడ్జ్ సుగాలి నారాయణ శుక్రవారం తీర్పు చెప్పారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిది లోని ఓ కాలనికి చెందిన 8 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి దగ్గరలో గల కిరణం షాప్ కు వెళ్ళగా అదే కాలనికి చెందిన కిరాణం షాప్ నిర్వాహకుడు, నిందితుడు అయిన ముస్తఫా(40) బాలికకు మాయమాటలు చెప్పి , బెదిరించి కిరణం షాప్ వెనుక లో ఉన్న ఒక గదిలోకి తీసుకొని వెళ్లి అత్యాచారం చేశాడు. బాదితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు ఎస్ ఐ రాజేష్ , సిఐ రాజశేఖర్ రాజు, డిఎస్పి లు నర్సయ్య , పరమేశ్వర్ రెడ్డి , రాజేంద్ర ప్రసాద్ విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ నిందితుని పై నేరం రుజువు కాగా యావజ్జీవ కారాగార శిక్షతో పాటుగా, రూ 7000 జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో స్పెషల్ పీపీ బాల త్రిపుర సుందరి, సి ఎం ఎస్ ఎస్.ఐ రాజు నాయక్,కోర్ట్ కానిస్టేబుల్స్ రంజిత్ కుమార్, కానిస్టేబుల్స్ కిరణ్, రాజు లు నిందితుల కి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించారు. వీరిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## ఎమ్మెల్యే సంజయ్ సమక్షంలో భారీ చేరికలు.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట,కుర్మపల్లి, రాయికల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్,బిజెపి నాయకులు భారీ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఆకర్షితులై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు.రామాజీపేట గ్రామానికి చెందిన200 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరగా,కుర్మపల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు, అలాగే రాయికల్ పట్టణానికి చెందిన బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గాజంగి విష్ణు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరందరికీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి అండగా నిలిచిందన్నారు.ఈ ఎన్నికల్లో సైతం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి, బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి,తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగుల నీలెక్క గుట్టలు మాయం చేశానా?

# భూకబ్జాలు చేశానా? పేదల ఇండ్లు కూల్చి సంపాదించానా?

## - కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**సూర్య,కరీంనగర్ రూరల్**

తెలంగాణలో అత్యంత అవినీతిపరుడివి నువ్వే. కరప్షన్ లో కరీంనగర్ టాప్ అని నిఘా నివేదికలే చెబుతున్నాయి. అందుకే నిన్ను కరీంనగర్ కే పరిమితం చేసి బి.ఫాం ఇవ్వకుండా సతాయించింది నిజం కాదా? నేను అధికారంలోనే లేను నిరంతరం పోరాటాలే చేసిన. నేనెట్లా అవినీతికి పాల్పడతా?...సోయిండే మాట్లాడుతున్నవా? నేను అవినీతిపరుడినట. నా దగ్గర డబ్బు సంచులున్నయట. అందుకే అధ్యక్ష పదవి నుండి నన్ను తీసేశారట%ొా% నేనేమైనా ఆయన లెక్క మంత్రినా? అధికారంలో ఉన్నామా? గంగుల లెక్క గుట్టలు మాయం చేశానా? భూములు కబ్జా చేసి కమీషన్లు దొబ్బిననా? నేనెట్లా అవినీతి చేస్తా?" బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రాష్ట్ర అధ్యక్షుడికి, జాతీయ ప్రధాన కార్యదర్శికి తేడా తెలియని మూరు?డు గంగుల అని ధ్వజమెత్తారు. "నా పార్టీ నాకు హెలికాప్టర్ ఇచ్చి రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారం చేయాలని పంపుతోంది. అవినీతికి పాల్పడితే ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వరు. హెలికాప్టర్ ఇవ్వరు. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వరు.. మోదీగారు అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరిగెస్తడని తెల్వదా?" అని నిలదీశారు. తెలంగాణలో అత్యంత అవినీతిపరుడు గంగుల కమలాకరేనని అన్నారు. అవినీతిలో తెలంగాణలో కరీంనగర్ టాప్ అని రాష్ట్ర ప్రభుత్వ నిఘా నివేదికలే చెబుతున్నయన్నారు. "అవినీతికి పాల్పడుతున్నందుకే గంగులను కరీంనగర్ కే పరిమితం చేసిండు. బి.ఫాం ఇవ్వకుండా సతాయించిండు" అంటూ కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని చామన్ పల్లి గ్రామానికి శుక్రవారం విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. తిలకం దిద్ది కొందరు, పూలు చల్లి కొందరు, శాలువా కప్పి ఇంకొందరు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సంజయ్ మాట్లాడుతూ నన్ను ఎంపీగా గెలిపిస్తే రోజు మీకోసం కొట్లాడిన. తెలంగాణ మొత్తం తిరిగి పేదల కోసం కోట్లాడిన. జైలుకు పోయిన. కేసీఆర్ నాకు ఇచ్చిన గిఫ్ట్ ఏందో తెలుసా 74 కేసులు నామీద పెట్టిండన్నారు మోదీ ప్రభుత్వం 2 లక్షల 40 వేల ఇండ్లు మంజూరు చేయిస్తే కేసీఆర్ ప్రభుత్వం వాటిని ప్రజలను కట్టివ్వలేదని. ఆ ఇండ్లు కట్టిస్తే తెలంగాణకు మరో 5 లక్షల ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నేను తీసుకుంటానని చెప్పినా పట్టించుకోలేదన్నారు. నేను వస్తుంటే తీగలగుట్టపల్లి బ్రిడ్జి దగ్గర గంటసేపు ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్న. 10 ఏండ్లుగా అక్కడ జనం ఇబ్బంది పడుతున్నరు. ఆర్వోబీ కట్టాలని అడుగుతున్నా ఏనాడూ గంగుల పట్టించుకోలేదు. నేనే కేంద్రంతో మాట్లాడి





నిధులు తీసుకొచ్చి ఆర్వోబీ పనులు మొదలైనయని తెలిపారు.. నేను చామన్ పల్లికి రాలేదంట . పంట నష్టపోతే ఈ ఊరికి వచ్చి అండగా నిలిచిన. వడ్ల కొనుగోలు టైంలో ఇక్కడికి వచ్చి మీ తరుపున కొట్లాడిన. మరి గంగుల ఈ ఊరికి ఏం చేసిండు. రేషన్ మంత్రి ఆయనే కదా ఒక్క సంతకం చేస్తే పేదొళ్లందరికీ కొత్త రేషన్ కార్డు ఇచ్చిండదా? అంతెందుకు పంట నష్టపోతే కేసీఆర్ ఈ జిల్లాకు వచ్చి పోయిండు కదా మీ బాబు (కేసీఆర్) వాళ్లకు ఎందుకు సాయం చేయలే? నేను మీకోసం కొట్లాడితే జైలుకు ఎందుక పంపాడని ప్రశ్నించాడు స్మార్ట్ సిటీ నిధులు నేను తీసుకొచ్చిన. కరీంనగర్.. వరంగల్ రోడ్డు, కరీంనగర్%ొా%జగిత్యాల రోడ్డు నిధులు నేను తీసుకొచ్చిన. ప్రభుత్వాసుపత్రి నిధులు నేను తీసుకొచ్చిన . కానీ వాటన్నింటికీ గంగుల కొబ్బరకాయలు కొడతడు.. నాకు డౌటొస్తుంది.. గంగుల ఏమైనా కొబ్బరికాయల దుకాణం పెట్టిండా? గంగులకు దమ్మంటే నేను చెప్పిన వాటిపై లెక్కలతోసహా చెప్పేందుకు సిద్ధం? ఆయనకు ఉందా? అన్నారు,గంగుల ఓడిపోవడం ఖాయమని, మూడోస్థానానికి పడిపోతున్నాననే భయంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు. లక్ష సెల్ ఫోన్లు, ఓటుకు రూ.10 వేలు ఇచ్చి గెలవాలని చూస్తున్నడని. నేను ప్రజలను నమ్ముకున్న. ధర్మాన్ని నమ్ముకున్న. ప్రజల కోసం పోరాడి జైలుకు వెళ్లిందెవరు? కుటుంబం కోసం వందల కోట్లు దిగమింగిందెవరో మీరే ఆలోచించండి. తప్పుడు మాటలు చెప్పి..తప్పుడు ప్రచారాలు చేసినోళ్ల సంగతి పైన భగవంతుడున్నడు. అమ్మవారు చూసుకుంట రన్నారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు మీరే తగిన తీర్పు ఇవ్వాలని సవినయంగా మనవి చేస్తున్నాట్లు పేర్కొన్నారు.



## బీజేపీలో చేరిన మాజీ కార్పొరేటర్

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్

### - పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ లోని 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు పెంట సత్యనారాయణ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. తన అనుచరులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీ కార్యాలయానికి వచ్చిన పెంట సత్యనారాయణను బండి సంజయ్ సాదరంగా ఆహ్వానిం చారు. ఆయనతోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు మంచిర్యాల జిల్లాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు పలువురు ఈరోజు కరీంనగర్ కు వచ్చి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘు, పార్టీ జిల్లాల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం.

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోత్సవాలు మధ్య కన్నుల పండుగగా జరిగింది. వేద పండితులు శ్రీ కుమారం రామాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం మహిళా భక్తుల కోలాటం మధ్య,గోవింద నామస్మరణ నడుమ వైభవోపేతగా ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సిత్రం



మెడలో మోకుతో జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సూర్య రాయికల్



రొట్టెలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి రావు

సూర్య కోరుట్ల టౌన్



ముఖ్యమంత్రి ఆటోగ్రాఫ్ తీసుకుంటున్న మహిళ నాయకురాలు గందె కల్పన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

## బ్యాలెట్ యూనిట్ పై రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహన

### - ర్యాండమైజేషన్ క్రమసంఖ్య ఆధారంగా నియోజక వర్గాలకు బయు ల పంపిణి

### - జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలింగ్ రోజు బ్యాలెట్ యూనిట్ ల ద్వారా ఓటు వినియోగంపై ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కరీంనగర్, హుజురాబాద్ నియోజక వర్గాల కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్ ల ర్యాండమై జేషన్ ప్రక్రియ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లా డుతూ, అక్టోబర్ 20, 2023న నిర్వహించిన మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ద్వారా 2674 బ్యాలెట్ యూనిట్లు, 2089 కంట్రోల్ యూనిట్లు, 2054 వివిపాట్ లను కరీంనగర్ 390, చోప్పదండి 327, మానకొండూర్ 316, హుజురాబాద్ 305 పోలింగ్ కేంద్రాల కొరకు 125% బియూ, 125% సియు, 140% వివిపాట్ ల చోప్పున పంపిణి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ 15న జరిగిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కరీంనగర్ నియోజక వర్గంలో 27 మంది అభ్యర్థులు, హుజు రాబాద్ నియోజక వర్గంలో 22 మంది, మానకొ ఒడూర్ నియోజక వర్గంలో 10 మంది, చోప్ప దండి నియోజక వర్గంలో 14 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారని. ఒక్క బ్యాలెట్ యూనిట్ ద్వారా 16 మంది అభ్యర్థులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉందని, కరీంనగర్, హుజురాబాద్ లలో అభ్యర్థులు అదనంగా ఉండడంతో అందుకు అనుగుణంగా జిల్లాలో నిలువ ఉంచిన 1003 బ్యాలెట్ యూనిట్ లకు ర్యాండమైజేషన్ ను నిర్వహించి కరీంనగర్ కు 488, హుజురాబాద్ కు 382 బ్యాలెట్ యూనిట్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ర్యాండమైజేషన్ అనం తరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవియం





గోడౌన్ లో ర్యాండమైజేషన్ క్రమ సంఖ్య అధారంగా వేరు చేసి నియోజక వర్గాల పంపిణి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్, హుజు రాబాద్ నియోజక వర్గాలలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయవలసి ఉన్నందున, రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగా హనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ ,బిజేపి పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, సీపీఐ (యం) మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.కె. సిరాజ్ హుస్సెన్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్ , , టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.